

**తుఫాన్ ప్రభావంతో..** హైదరాబాద్‌లో చెదురు ముదురు వర్షాలు కురుస్తున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం కురిసిన వానలకు పలువురు గొడుగుల సాయంతో తమ పనుల్లో నిమగ్నమయ్యారు. – కంటోన్మెంట్/సికింద్రాబాద్





## ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి

జూబ్లీహిల్స్,డిసెంబర్5: మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో జాగ్రత్తలు పాటించాలని అమీర్‌పేట్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ రేవతి పేర్కొన్నారు. అకాల వర్షాలతో వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంగళవారం యూసుఫ్‌గూడ బస్తీ దవాఖానను సందర్శించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.





పద్మారావుకు మిఠాయి తినిపిస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్, పద్మారావును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

# హ్యాట్రిక్ పద్మారావుకు..అభినందనలు

సికింద్రాబాద్/అడ్డగుట్ట, డిసెంబర్5: సికింద్రాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో తీగుళ్ల పద్మారావుగౌడ్ భారీ మెజార్టీతో విజయం సాధించారు.దీంతో మంగళవారం పలువురు నాయకులు సికింద్రాబాద్ మోండా మార్కెట్ ,టకారాబస్తీలోని ఆయన నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు.సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా మూడోసారి గెలుపొందిన పద్మారావుగౌడ్‌ను సవరాలబస్తీకి చెందిన నాయకులు,మొండి బండ కులస్తుల సంఘం నేత పొగర్తి భువన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

### శాలువా కప్పి..మిఠాయిలు తినిపించి..

సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన తీగుళ్ల పద్మారావుగౌడ్‌ను అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మారావుకు మిఠాయి తినిపించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీ వెంటే ఉన్నారని మరోసారి రుజువైందన్నారు. విపత్కర పరిస్థితుల్లో కూడా 45 వేలకు పైగా మెజార్టీ సాధించడం గొప్ప విషయమన్నారు.



శ్రీ వీరభద్రస్వామి కల్యాణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాసుల వినోద్ తదితరులు

## శ్రీ వీరభద్రస్వామి కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

కాచిగూడ,డిసెంబర్ 5: శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ దేవాలయం సమీపంలో గల ఏపీఆర్ గార్డెన్స్‌లో శ్రీ వీరభద్రస్వామి కల్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ తెలిపారు. మంగళవారం కాచిగూడ కార్యాలయంలో వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, కరుణ, ఆనంద్‌రావు, కొండూరు వినోద్‌కుమార్, విజయ్‌కుమార్,వంశీ, చక్రపాణి, మాదవ్, విష్ణువర్ధన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే లాస్యనందితను సత్కరిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు ప్యారసాని భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్‌లు, బీఆర్‌ఎస్ పార్టీ మహిళా నేతలు

# అందరికీ అందుబాటులో ఉంటా

**ఎమ్మెల్యే లాస్యనందితకు శుభాకాంక్షల వెల్లువ ● భారీగా తరలివచ్చిన గులాబీశ్రేణులు, స్థానికులు**

కంటోన్మెంట్, డిసెంబర్ 5: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గ్యాని లాస్యనందిత విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలు, పార్టీ శ్రేణుల సమష్టి కృషితోనే తాను భారీ మెజార్టీతో విజయం సాధించానని ఎమ్మెల్యే లాస్యనందిత తెలిపారు. తనకు అపూర్వ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజలకు మరింత సేవచేసి, తన తండ్రి సాయన్న పేరు నిలబెడతానన్నారు. ఈ మేరకు మంగళవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్యనందితకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. స్థానిక మహిళలు, యువత కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. భారీ గజమాలతో సత్కరించారు.

దీంతో లాస్యనందిత నివాసంలో జనసందోహం కనిపించింది. జై సాయన్న.. జై లాస్యనందిత నినాదాలతో పార్టీ క్యాడర్ సందడి చేశారు. మరోవైపు ఎమ్మెల్యే లాస్యనందిత విజయం సాధించడంతో పార్టీ నేతలు, అభిమానులు స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే లాస్యనందితను కలిసిన వారిలో బోర్డు మాజీ సభ్యులు భాగ్యశ్రీ శ్యాంకుమార్, సీనియర్ నాయకులు శ్యాంకుమార్, మహిళా నేతలు విజయలక్ష్మి, మనీషా, ఈశ్వరమ్మ, నాగ భార్గవితో పాటు శివ నారాయణ్ శర్మ, అజయ్ శర్మ, భాస్కర్ ముదిరాజ్, హరి, పలు వార్డులకు చెందిన సీనియర్ , యువ నాయకులు, ఆలయ కమిటీల సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కార్ఖానాలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లాస్యనందితకు మిఠాయిలు తినిపిస్తున్న నియోజకవర్గ మహిళలు



గజమాలతో ఎమ్మెల్యే లాస్యనందితను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు

## భూసారాన్ని కాపాడుకోవాలి

కవాడిగూడ, డిసెంబర్ 5: అధిక దిగుబడిని ఆశించి రసాయన ఎరువులు వాడడం వలన సూక్ష్మ జీవులు నశించి పోయి మొక్కలకు సరియైన పోషకాలు అందడం లేదని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి, ఇంగ్లిష్ యూనియన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి. స్వర్ణలత, ఇషా ఫౌండేషన్ ప్రతినిధి ప్రియదర్శినిలు అన్నారు. ప్రతి ఒక్కరూ భూసారాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వారు పేర్కొన్నారు. ప్రపంచ భూ సంరక్షణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కవాడిగూడలోని ఇంగ్లిష్ యూనియన్ హైస్కూల్, ఇషా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్‌పై విద్యార్థులు ప్ల-కార్డులను చేతబూని 'భూమిని సంరక్షించుకోవాలి – భూసారాన్ని కాపాడుకోవాలి' అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలోని సారం తగ్గిపోవడం వల్ల దేశానికే కాకుండా, ప్రపంచానికే అతిపెద్ద సమస్యగా మారుతుందన్నారు.

**PUBLIC NOTICE**

It is here by informed that my client **Mrs.R.S.S.S.B.Sailaja Kumari** is the owner of the property being Shop No.143, 1St Floor of Navketan Complex, Muncipal.Nos.1-1-130 to 1-1-144/143 in Premises No.1-1-130 to 1-1-139, 1-1-140 to 1-1-144, situated at Sarojini Devi Road, Secunderabad from Mr.P.Raja Ernest Reddy vide Registered Sale Deed bearing document No. 16 of 2009 dated 06.01.2009; who has acquired the same vide Registered Sale Deed bearing doc no.2023 of 2006 dated 05.10.2006 from M/s.Aswamedh Enterprises who in turn purchased the same vide Registered Sale Deed bearing document No. 580 of 1995 dated 18.07.1995 from M/s.Navketan Enterprises. It is further informed that my client, Mrs.R.S.S.S.B.Sailaja Kumari has lost/misplaced her original link title document i.e. Registered Sale Deed bearing document No. 580 of 1995 pertaining to the said property during transit from Navketan Complex to Monda Market.

Further it is informed that, any person who has found/finds the above mentioned documents may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone or If any person(s) is/are having any objections, claims, right, lien, title over the said property may please contact the undersigned within **07 days** from the date of publication of this notice with relevant documents in support of their claim; As otherwise my client will proceed with the transaction, treating no claims whatsoever in nature over the said property.

Sd/- **Mr.Sriram Regani,** Advocate
Flat No.307, MNK'S Vittal's Central Court,
New Bhoiguda, Secunderabad -500003
Cell: 9849781090, Email:sriramregani@gmail.com